# అపార్థం

రచన :

= శ్రీ పి. వి. సుబ్రహ్మణ్యం =



'కష్టాలలోవున్న నిన్నుచూచి దుఃఖిస్తున్నానే గాని - రఘు. నిన్ను ఏవిధంగాగూడా ఆదుకోలేకపోతున్నాను' అన్నాడు మిత్రుడు క్రిష్ణమూర్తి, రఘువైపుగా తిరిగి; ఊబిలో దిగబడిన వానివైపు చూచి సంతాపాన్ని వెలిబుచ్చేవాడిలాగా. ఆ మాటలతో రఘు ఓ చిరు నగవుతోసహా ఒక చిన్న శ్వాస విడచి శూన్యంలోనుండి క్రిష్ణమూర్తివైపు త్రిప్పాడు తన చూపులను…

రఘు తలిదండ్రులను ఎదిరించి తాను ప్రేమించిన అమ్మాయి 'విమల' ను వివాహం చేసుకొన్నాడు. ఏదో చేస్తూన్నది చిన్న వుద్యోగమే అయినా తమ సంసారం ఒడుదుడుకులు లేకుండా సాగిపోతోండేది. నిన్న మొన్నటిదాకా అలాగే సాగిపోతోండేది. కాని నేడు ఆ శాంతి లేదు. అశాంతి, అశాంతి- ఎటు చూచినా అశాంతి-ఈ లోకమే అశాంతిమయంగా మారిపోయింది.

'రఘు: జరిగిందాన్ని గురించి ఆలోచించుకొని భాదపడేకన్నా జరగబోయేదాన్ని గురించి ఆలోచించటం మంచిది' తిరిగి అన్నాడు క్రిష్ణమూర్తి రఘుని సంబోధిస్తూ!

'ఊ' యేముంది మూర్తి. ఇంకా ఈ జీవితం ఎందుకు. అటు అయినవారికి దూరమయాను. ఎందుకు? విమలకోసం. అలాటి, విమలే ఈనాడు నాకు దూరమయింది. చనిపోయినా సంతోషించేవాడినికాని … కాని ఏమిటి-అపనింద … ఏ నోటవిన్నా విమల- 'లేచిపోయింది' అంటున్నమాటే, కళ్ళనిండా నీళ్ళుపెట్టుకొన్నాడు.

జరిగింది ఏదో జరిగింది. నా మాట విను రఘు నీవు ఊ! అంటే విమలకంటే అందమయిన అమ్మాయిని వెతికి వివాహం చేయిస్తా! అసలు అలాంటి వుత్తమ ఇల్లాలు ఇలా చేసిందంటే నాకే అనుమానంగా వుంది. అనుమానమేమిటి నా బొంద…ఊరే నోరయి కూస్తోంటే ఇంకా నీ పిచ్చిగాకపోతే అలా విమల…విమల అంటు కలవరిస్తు కూర్చుంటాను?

ఎలాగ అంటున్నావు నీ నోటితో ఇంకా ఆ మాటలు. పదిమందిలో నీ పరువు మర్యాదలు ఆలోచించకుండా అలా అకస్మాత్తుగా

అంతర్ధానమయిపోయినదాన్ని. అన్నాడు వుద్రేకంగా క్రిష్ణమూర్తి.

అబ్బా! ఆపరా మూర్తి ఆపు. నీకేమి తెలుస్తుందిరా నా బాధ. ఆమెమీద ఎంత ప్రేమాభిమానాలు వుండి నేను నా తలిదండ్రులను, బంధువులను విడచివచ్చానో కాని మూర్తి...

ప్రశ్నార్థకంగా మూర్తి, రఘు వైపు చూచాడు.

ఆలోచిస్తే ఆమెగూడా తన తల్లిదండ్రులను ఎదిరించి అయినవారికి దూరమయి నా కోసమై వచ్చిందేకదా ... ఎందుకో మూర్తి ఆలోచిస్తే, నా విమల అలాగా ఎన్నటికి చేసి వుండదు అనిపిస్తోంది. అనిపిస్తోందిన ఏమిటి... నా విమల అలా ఎన్నటికి చేసివుండదు అంటు తన మనస్సులో వున్న సత్యాన్ని వెలిబుచ్చాడు రఘు.

ఆ మాటలు విన్న మూర్తికి ఆశ్చర్యపడాలో, కోపపడాలో అర్థంకాలేదు. అందువల్ల రఘువైపు 'అదోమాదిరిగా చూచి' ఏమిట్రా నీ పిచ్చి. ఊరంతా కోడై కూస్తోంటే...నీకు నమ్మకం కుదరలేదా! ఆలోచించు ఇదంతా మన కళ్ళ ఎదురుగా జరిగిందే కదా నిన్న మధ్యాహ్నంవరకు ఇంట్లో వున్న విమల నీవు ఆఫీసునుండి వచ్చేసరికి ఏమయింది? ఎలా అదృశ్యమయింది...?

'అబ్బ...మూర్తి ఆపు. లేచిపోయింది... లేచిపోయింది...' అని ఆనకు అన్నాడు రఘు బాధగా.

'ఏం. మరి ఇప్పుడయినా తెలుసుకొన్నావా!' ఆత్రుతగా ప్రశ్నించాడు మూర్తి.

లేదు బ్రదర్, నేను నమ్మను. నా విమల ఏనాటికి అలాంటిది కాదు. నా అంతరాత్మ అనుక్షణ నొక్కి నొక్కి చెప్తూన్నది. నన్ను ఇంకా రెచ్చగొట్టక కొంచంసేపు వంటరిగా వుండనీరా మూర్తి ప్లీజ్ నీవు ఇంటికెళ్ళు, ప్లీజ్' అర్థించాడు రఘు.

'సరేరా...నే వెళ్తాను. అలాగే ఈ వూరి బయట కూర్చోక త్వరగా మా ఇంటికి రా నీకోసం భోజనంగూడ చేయక కూర్చోంటా' అంటు ఊరివైపుగా వెళ్లాడు క్రిష్ణమూర్తి.

రఘు అలాగే ఆలోచిస్తూ కూర్చున్నాడు. ఎంత ఆలోచించినా అతని అంతరాత్మ విమలను నిర్దోషినిగా చూపిస్తోంది.

అలాగే ఒక వారం రోజులు గడచిపోయాయి.

సరిగ్గా పది గంటల సమయం కావస్తోంది. క్రిష్ణమూర్తి త్వర త్వరగా పెద్ద పెద్ద అడుగులు వేసుకొంటు తొందరగా రఘు ఇంట్లో ప్రవేశించాడు. ప్రవేశించిదే తడవుగా తొందరగా 'రఘు ... ఒరేయ్ రఘు ... ' అంటు ఏదో చెప్పబోయాడు ... ఏదో పెళ్ళిపెత్తనం చేసి వచ్చినవాడిలాగా.

అంతలోనే రఘు అందుకొని ఒరేయ్ మూర్తి అలా కూర్చో అంటు కుర్చి చూపించిచాడు. మూర్తి జేబినుండి వుత్తరం తీసి రఘు చేతికిచ్చాడు. ఏమిట్రా ట్రాన్సఫర్ అయిందా ఏమిటి అంటు తీసుకొని మడతలు విప్పి చూచి ఆశ్చర్యపోయాడు.

నమస్కారమండి!

OUR HEARTY DIWALI GREETINGS TO OUR
PATRONS AND WELL-WISHERS

**THE ORIENT LITHO PRESS**

**P. B. No. 17.**

SIVAKASI (S.I.)

**A Leading Calendar Manufacturers in India.**

మీరు చెప్పకుండా వెళ్ళిపోయినందుకు నన్ను క్షమిస్తారుగదు. నన్నేంచేయమంటారండి పరిస్థితులు అలాంటివి. కలలోగూడా నన్ను పిలుస్తారు నేను వారింటికి వెళతాను అని అనుకోనని నాకు ఆదినం మీరు ఆఫీసుకు వెళ్లేక టెలిగ్రాం వచ్చింది. అందులో విషయం చూచి నేను నమ్మలేకపోయాను. మా తండ్రికి ఆపదగా వుందని వచ్చింది. అలాంటప్పుడు నన్నేమి చేయమంటారండి. మీరేమో వెళ్ళేటప్పుడు ఆఫీసు పనిమీద ప్రక్క ఊరికి వెళుతున్నాను, రెండురోజుల వరకు రాలేను అన్నారు. నాకప్పట్లో ఏమీ తోచలేదు. అదేసమయంలో రైలు టయిమయింది వెంటనే తొందరగా వెళ్ళాను.

కాని ఇన్నిరోజులు ఎందుకు జాబు వ్రాయలేదా అని ఇప్పుడు చింతిస్తున్నాను. ఏం, చేయమంటారు నే వెళ్ళేటప్పటికే ఆయనకు చాలా సీరియస్‌గా వుంది. డాక్టర్లు ఈ నాలుగు రోజులు తమ శక్తివంచన లేకుండా ఆయన్ను బ్రతికించాలని చూచారు కాని ఫలించలేదు. ఆయన ఈదినం చనిపోయారు. అందువల్లనే ఇన్నిరోజులు జాబు వ్రాయలేకపోయాను ఇక్కడ అమ్మ వంటరిగా వుండడం నాకు ఇష్టంలేదు. మీరు త్వరగా వస్తే అందరము కలసి అక్కడికి వెళ్ళవచ్చు. మీరు త్వరగా వస్తారని నమ్ముతున్నాను. నాన్నగారుకూడా ఆఖరు దినాల్లో మన వివాహ విషయంగా చాలా బాధపడ్డారు. తొందరపడి

(తరువాయి 82వ పేజీలో)

అన్నాడు నరశింహం ... కోపంతో చేతులు వూపుతూ!...తన క్లాస్ మేటు అరుంధతి తన వైపు కన్నెత్తి చూడలేదనే కోపంతో.

అవున్రోయ్! ... వాడిమాటే మరచిపోయాము సుమా! ఇంకెక్కడికి ... ఆ అరుంధతితో, ఏ సినిమాకో చెక్కేసి వుంటాడు... అన్నాడు అప్పారావు ... తనకంతా తెలుసన్నట్లు.

విశ్వానికి చిరాకు ఎక్కువయింది. అబ్బ! ఆపండిరా మీ గోల ... వాడెలాపోతే మనకెందుకురా!...యిప్పటికే పదకొండయింది. యిక నిద్రపోండిరా బాబూ!! అంటూ లేచాడు.

వాడిమాట ఎవరూ కాదనలేదు ... మరి కొంతసేపటికి ఆ గదిలో నిశ్శబ్దం రాజ్యం చేస్తోంది ... కానీ, శ్యామలరావు డిటెక్టివ్ నవల చదవడంలో లీనమయిపోయాడు... క్షణాలు నిశ్శబ్దంగా దొర్లిపోతున్నాయి!

ఇంతలో తలుపు చప్పుడయింది!!

మంచి సస్పెన్సులోవున్న శ్యామలరావు ఉలిక్కిపడ్డాడు ... మిత్రులవైపు చూసాడు. పుస్తకాలు గుండెలమీద పెట్టుకుని జోగుతున్నారు—

'ఎవరు?'...అడిగాడు శ్యామలరావు.

కానీ, సమాధానం రాలేదు ... చప్పుడు మాత్రం అయింది.

కూర్చున్న చోటునుండి లేచాడు. ఎవడో దొంగ వెధవ అయివుంటాడని అనుమానపడినాడు. మూల జారబడివున్న దుడ్డుకర్ర తీసాడు. నెమ్మదిగా అడుగులు వేసుకుంటూ, కిష్టిగాడివైపు వెళ్ళి, వాడిని లేపాడు.

ఉలిక్కిపడిలేచి అరవబోయాడు క్రిష్ణారావు. వెంటనే వాడి నోరు నొక్కేసి. చెవిలో అసలు వార్త నెమ్మదిగా చెప్పాడు. అందరినీ, నిశ్శబ్దంగా లేపాడు క్రిష్ణారావు, అలా తలుపు కొడుతున్నది, ఎవరో దొంగ వెధవ అని అందరూ నిశ్చయించుకున్నారు.

నలుగురూ కూడబలుక్కుని, దీపం ఆర్పేసి, పెద్ద దుప్పటీ ఒకటి పట్టుకుని తలుపు దగ్గరకు నడిచాడు చప్పుడుకాకుండా. అక

(29వ పేజీ తరువాయి)

ఏదయినా తప్పుచేసివుంటే నన్ను క్షమిస్తారని ఆసిస్తున్నాను.

ఇట్లు
మీ పాదదాసి,
విమల.

జాబు చదివిన మూర్తి కళ్ళనుండి అశ్రువులు రాలాయి. రఘు నన్ను క్షమించరా··· అగ్నిలాంటి ఇల్లాలిని చదువుకున్నవాడయిన నేనుగూడా లోకులమాదిరే అపార్థం చేసుకున్నాను. ఆ విషయం చెప్పడానికే ఇక్కడికి వచ్చాను.

ఒరేయ్ బ్రదర్ పదరా వెళ్దాం, వెంటనే మా చెల్లాయి విమల వద్దకు వెళ్ళి ఆమెతో నేపడ్డ పొరపాటును చెప్పి పశ్చాత్తాప పొందంది నాకు సంతోషమే లేదు, పద రైలుకు టయమయింది. పదరా ఇదంతా నా హృదయ దౌర్బల్యం···అలాగా అపార్థంచేసుకొన్నాను. పదరా తొందరగా అంటు మిత్రులిద్దరు స్టేషనువైపు బయులుదేరారు. ఇలాంటి అపార్థాలతో ఎంతమంది సతమతమవుతున్నారో దేవునికే తెలియాలి!!